నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
ఆదివారం | అక్టోబర్ 20. 2024 | www.navatelangana.com

విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకోండి: ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు మంచి లక్ష్యాలు ఎంచుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలఆవరణలో, పూర్వపు విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద (34), మెరిట్ (32) సాధించిన మొత్తం 66 మంది విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సుమారు 4,55,000 రూపాయల స్కాలర్‌షిప్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతి రోజూ ఏ వార్త చూసిన హెడ్ లైన్ విద్య పైన కనిపిస్తుందని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా విద్య, వైద్యం విషయం లో పూర్తిగా వెనక పడ్డామని అసెంబ్లీ లో గణాంకాలతో సహా వివరించానని ఆయన గుర్తు చేశారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో వసతులను పెంచుకుందామని విద్యాలయాలను విశ్వ విద్యాలయం అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం కావాలని, మొదటి సంవత్సరం బలమైన పునాది వేసుకొంటేనే భవిష్యత్తు నిర్మాణం బలంగా ఉంటుందన్నారు.మన రాష్ట్రంలో ఎవరూ చేయలేని ప్రయోగాన్ని స్కిల్ డెవలప్మెంట్ యునివర్సిటీ ని 57 ఎకరాల స్థలంలో ఎనిమిది కోర్సులతో ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్ లో ఉండే స్కిల్ యూనివర్సిటీ కి అనుబంధంగా ప్రతి జిల్లా లో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉంటుందన్నారు. అందుకు 500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, కార్పస్ ఫండ్ కు 100 కోట్ల రూపాయలు ఆదాని గ్రూప్ అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్కిల్స్ కలిగి ఉంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, లక్షలమంది పనిచేస్తున్న గొప్ప గొప్ప సంస్థల లో మీరు కూడా ఉపాధి అవకాశాలు మెరుగు నేర్చుకోవడానికి, స్కిల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. రాబోయే 4 సంవత్సరాల కాలంలో విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు మెరుగైన వసతులు కల్పించి దేశానికి ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తామని, విద్యలో వెనక బడిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ బాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షులు రామేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘువేంధర్,కుమార్,ఎన్.శ్రీనివాస్, శ్యాం,రాం చంద్ర, పి.లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ల,మోతిలాల్,ఉమర్,ఖాజా పాషా, పాపారాయుడు, నాయకులు శ్రీనివాస్ యాదవ్,సల్మాన్, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

మండలంలో తిర్మలపూర్ గ్రామ పంచాయ తీలోని మల్లి ఆంజ నేయులు(38) అనారోగ్యంతో మర ణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. ఆంజనేయులు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.ఐదు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ శంకర్, గుర్రంకాడి యాదగిరి,కావాలి రాజు, పోలేపల్లి నర్సింహులు, గుర్రం కాడి చెన్నయ్య,అనిల్, నర్సింహులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువు, క్రీడల్లో ప్రతిభ చాటాలి

- టీజీఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్
- స్వీయరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి
- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్
- టిమిరిస్ బాలికల పాఠశాలల్లో కరాటే శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం భగీరథకాలనీలో మైనార్టీ బాలికల గురుకుల 1, 2, 3 పాఠశాలల సముదాయంలో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో రాణిలక్ష్మిబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ పథకం కింద బాలికలకు ఏర్పాటు చేసిన కరాటే శిక్షణను శనివారం టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ కరాటే శిక్షణతో బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టిమిరిస్ గురుకులాలను మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తుందన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ కొన్నేళ్ల నుంచి కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్వీయరక్షణ కోసం బాలికలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. కరాటే శిక్షణను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఎల్ సీ ఖాజా బావుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలపాటు కరాటే శిక్షణ ఏర్పాటు చేసిందన్నారు. కింగ్‌షో తో కాన్ కరాటే దూ ఇండియా మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో గురుకుల బాలికల పాఠశాలల ప్రిన్సిపాళ్లు కె. లక్ష్మి, శ్రీదేవి, కె.సురేఖ, కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాట్రన్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు అజ్మత్అలీ, అవేజ్ అహ్మద్, అక్బర్, షాఫైనల్, జాకీర్, సీనియర్ కరాటే మాస్టర్ తాజుద్దీన్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అర్ష్ జమీల్ , నేహా ఫాతిమా, మరియా బేగం పాల్గొన్నారు.

రాజు పటేల్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రానికి చెందిన రాజుపటేల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడం వల్ల విషయం తెలుసుకున్న మాజీ డీసీసీ అధికార ప్రతినిధి ధుశ్యంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన రాజు పటేల్ పలుకరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్ ,హరలింగం ,ముదిరాజ్ నవాజ్ రెడ్డి ,తులసి రాం నాయక్, మాజీ జడ్పీటీసీ ఇందిరాశ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, గాండ్ల శేఖరయ్య, బంక వెంకటయ్య ,బంక ఆంజనేయులు ,అమ్మాపూర్ నర్సింహులు, అంబదాస్ నాయక్ ,శివ కుమార్ దేవని, ఆనంద్, నీలకంత, హమీద్ ,మహేక్ సురేష్ , ప్రేమ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ



నవ తెలంగాణ మిడ్జిల్

మిడ్జిల్ మండలంలో జీపీ ప్లాట్లుగా వేసి విక్రయించిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా చూపించి రిజిష్టర్ చేసిన మండల అధికారులపై దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో 2007 లో ప్లాట్లుగా వేసి విక్రయి ంచిన భూమిని ఇటీవల వ్యవసాయ భూమిగా చూపిస్తూ మళ్లీ రిజిష్టర్ చేసారంటూ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన అనిరుధ్ రెడ్డి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మహబూబ్నగర్ కలెక్టర్కు లేఖ రాశారు. జడ్చర్ల నియోజకవర్గంలో భూ అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులందరూ చట్టపరంగా పనిచేయాలని చట్టానికి విరుద్ధంగా ఎవరు పనులు చేసిన ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

- సన్నాల బోనస్‌కు సవాలక్ష సమస్యలు
- కల్లాలకు రాని వరి ధాన్యం
- ప్రైవేటులో మద్దతు కన్నా అధిక ధరకు కొనుగోలు చేసే అవకాశం

రైతులు తాము పండించిన వరి ప్రమాణాలకు అనుగుణంగా గింజలను శుద్రపరిచి ఎండ పెట్టి తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి.కిలో ధాన్యాన్ని శాంపిల్ చూయించి టోకెన్ తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు నిర్ధారిస్తేనే ధాన్యానికి బొనస్ వస్తుంది. ఇప్పటివరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వరి ధాన్యం కల్లాలకు రాలేదు. కొనుగోలు కేంద్రాలను సైతం నామమాత్రంగా ప్రారంభిస్తున్నారు. ముఖ్యంగా సన్నాలు వడ్లకు బోనస్ రావడానికి సవాలక్ష సమస్యలు అర్థమవుతున్నాయని రైతులు తెలిపారు.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి





బోనస్ ఇచ్చి నిబంధనలు ఎన్నో..

సన్నాల వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తున్నట్లు చెప్పి అనేక నిబంధనలు పెడుతున్నాను.గింజను కొలచి బోనస్ నిర్ణయిస్తున్నారు. కింజ పొడుగు 6 ఎంఎం వెడల్పు రెండు ఎంఎం తక్కువ కాకుండా ఉండాలి. ఈ నిబంధనలకు ఏది లేకున్నా బోనస్ వచ్చే అవకాశాలు లేవు. 17శాతం తేమ ఒక శాతం తాలు మించి ఉండరాదు. రైతులు ఆధార కార్డు ద్వారా తమ పేరును నమోదు చేసుకొని ధాన్యాన్ని అమ్మవలసీ ఉంటుంది.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగా ప్రారంభమయ్యాయి.వరి ధాన్యం కల్లాలకు రావడం లేదు. మరో 15 రోజులైనా ధాన్యం వచ్చే అవకాశాలు లేవు. తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ క్వింటాలకు 500 ఇస్తామని చెబుతున్నా వివిధ కారణాల వల్ల రైతుకు బోనస్ అందే అవకాశాలు లేవు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిని సహకార సంఘాలు మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు అప్పగించారు. వనపర్తిలో 9 కోనుగోలు కేంద్రాలు గద్వాలలో నాలుగు మహబూబ్‌నగర్లో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం లేదు. వనపర్తి జిల్లాలో 1,94,236 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ఇందులో సన్నాలు 1,53,993 ఎకరాలు సాగు చేశారు. దొడ్డు రకం వరి 400228 ఎకరాలలో సాగు చేశారు. ఐదు లక్షల 12 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావాల్సింది.మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 ఖరారు చేశారు. ధాన్యం కొనుగోలుకు కోటీ గన్నీస్ బ్యాగులు అవసరముంటుంది.

ప్రైవేటులో అధిక ధరలు

సన్నాల ఒడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వ మద్దతు ధర కంటే ప్రైవేటు లోనే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే రైతులను కలిసి తమకే అమ్మాలని మిల్లర్లు ఒప్పందం చేసుకుంటున్నారు. రైతులకు కొంత డబ్బు ఇచ్చి ప్రభుత్వ ధర కంటే అధిక ధరకు కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం పెట్టే నియమాలు నిబంధనలను చూసి ప్రైవేట్ లోనే నమ్మకానికి రైతులు ముందుకు వెళుతున్నారు.

నిబంధనలకు లోబడి కొనుగోలు చేస్తాం

జిల్లాలో వరి ధాన్యం ఇంకా రావడం లేదు. ఇప్పటికే 297 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించాం. 9 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం . ప్రభుత్వ నియమ నబంధనల మేరకు తాలు తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వస్తే మంచి ధర పలుకుతుంది. ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలను పాటించి అధిక ధరను పొందాలని కోరుతున్నాం

షేక్ ఇర్ఫాన్
సివిల్ సప్లై డిఎం వనపర్తి

విద్యుత్ అంతరాయ సమస్యను పరిష్కరించండి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ లకు కరెంటు అంతరాయం పరిష్కరించాలని విద్యుత్ ఫోరమ్ లో ఫిర్యాదు చేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం సదరన్ పవర్ డిస్ట్రిబ్యూట్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్ సర్కిల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యుత్ పోర జడ్చర్ల,మహబూబ్ నగర్ ఎలక్ట్రిసిటీడి ఈ కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. దివిటీపల్లి డబుల్ బెడ్రూంలో విద్యుత్తు అంతరాయంపై ఫోరంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వరదగాలన్న,డబల్ బెడ్ రూమ్ ఐక్యవేదిక కార్యదర్శి కడియాల మోహన్, ప్రచార కార్యదర్శి కొత్తగొల్ల రామాంజనేయులు ఫోరంలో ఫిర్యాదు చేస్తూ, డబల్ బెడ్ రూంలో రోజుకు పది పదిహేను సార్లు విద్యుత్తు రావడం, పోవడం వల్ల లోఓల్టేజ్ ,వల్ల ఫ్రీజులు ,కూలర్లు, బల్బులు ,ఎలక్ట్రిసిటీ పరికరాలన్నీ కాలిపోవడం జరుగుతుందన్నారు.వర్షం వచ్చినా,గాలి వచ్చినా కరెంటు ఉండడం లేదని ,రాత్రి వేళలో కరెంటు పోవడం వల్ల దొంగల బెడద ,పాములు, విషపురుగులు, కప్పలు, తేళ్ల ఇండ్లలోకి రావడం వల్ల అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. మరోవైపున కరెంటు పోవడం వల్ల రాత్రి వేళల్లో నిద్రలేక ఇబ్బందుల గురైతున్నారని తెలిపారు.పరీక్షల టైంలో కరెంటు లేక పోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు. ఈ విషయమై తక్షణమే విద్యుత్ పోరం అధికారులు చర్యలు చేపట్టి కొత్త (ట్రాన్స్ఫర్) సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్తు కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్ పోరానికి ఫిర్యాదు చేశారు. ఫోరమ్ అధికారులు పి నాగేశ్వరరావు ఫోరం చైర్ పర్సన్, రామాంజ నాయక్ మెంబర్ ఫైనాన్స్ ,పివి రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్



నవతెలంగాణ - మిడ్జిల్

మండల కేంద్రం నుండి మర్లబాయి తండాకు గతంలో ఉన్న ప్రభుత్వం బీటీ రోడ్డు వేస్తే రోడ్డు చుట్టు పక్కల ఉన్న రైతులు రోడ్డును ఆక్రమించి సాగు చేస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ ,గిరిజన సంఘ నాయకులతో కలిసి తహసీల్దార్ రాజుకు శనివారం వినతి పత్రం అందజేశారు.బీటీ రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల సర్వీస్ రోడ్డు ఉండేదని ఇప్పుడు సర్వీస్ రోడ్డు లేకుండా ఆక్రమించుకుంటున్నారని వినిపించుకున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలకు రహదారి లేక ప్రమాదాలకు గురై ప్రమాదం ఉందని ఆయన చెప్పారు.కార్యక్రమంలో పల్లె తిరుపతి, హను మంత్ నాయక్, అరవింద్, యాదయ్య, రాహుల్, విష్ణు , రెడ్య నాయక్ , మున్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు దక్కకుండా చూడండి :ఎమ్మెల్యే



నవతెలంగాణ - జడ్చర్ల

గ్రామాల్లో అనర్హులైన ఏ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాకుండా మహిళా సమాఖ్యలు, మహిళా సంఘాల సభ్యులు చూసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్ల తరహా లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఎక్కడా అవినీతి జరగ కుండా నిఘా పెట్టాల్సిన బాధ్యత కూడా మహిళా సంఘాల దేనని చెప్పారు. తన నియోజకవర్గంలోని ప్రతి మహిళకు వచ్చే ఏడాది చీరలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన జడ్చర్ల నియోజకవర్గ స్థాయి మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఐకేపీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న గ్రామ, వార్డు కమిటీల్లో మహిళా సంఘాలకు చెందిన సభ్యులను కూడా సభ్యులుగా నియమించిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కేటా యిం పులో అవినీతి జరిగిందని, ఒక ఇంటి కోసం రూ.2 లక్షల దాకా బీఆర్ఎస్ నేతలు వసూలు చేసి, ఎలాంటి అలా ట్మెంట్లు లేకుండానే అనర్హులను కూడా తీసుకెళ్లి ఆ ఇళ్లలో పెట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం అలాంటి వారిని ఆ ఇండ్ల నుంచి తొలగించడం కష్టమౌతోందని తెలిపారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అలాంటి అవక తవకలు, అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మహిళా సంఘాలదేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తిగా అర్హులకే అందాలని ఒక్క ఇల్లు కూడా అనర్హులకు ఇవ్వడానికి వీల్లేదని అన్నారు.తన వ్యక్తిగత ఫోన్ నెంబర్‌ను కూడా మహిళా సంఘాల వారికి ఆయన అందించారు. కాగా మహిళలు అంటే తనకు ఎంతో గౌరవమని , అందుకే వచ్చే సంక్రాంతి లేదా ఉగాదికి నియోజకవర్గంలోని మహిళలు అందరికీ తాను చీరలు ఇవ్వాలని నిర్ణయి ంచానని వెల్లడించారు.ఉర్కొండ మహిళా సమాఖ్య భవనం మరమ్మతులకు రూ.లక్ష తాను సొంతంగా ఇస్తానని ప్రకటించారు. మహిళా సమాఖ్యకు కొత్త భవనం కట్టు కోవడానికి 500 గజాల స్థలం కేటాయించాల్సిందిగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి కోరగా అందు కు కలెక్టర్ అంగీకారం తెలిపారు. నవాబుపేటలో ఉన్న సీతాఫలాల పల్పింగ్ యూనిట్ ను సందర్శించారు. మరమ్మత్తులకు రూ.5 లక్షలు కేటాయి స్తున్నట్లు తెలిపారు. అన్ని మండల మహిళా సమాఖ్యల భవనాలకు మర మ్మత్తులు చేయడంతో పాటుగా భవనాలు లేని చోట కొత్త భవనాలను నిర్మించడానికి కృషి చేస్తానని హామీ నిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండ లాలకు చెందిన మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు హాజరయ్యారు.

వేధింపులపై బగ్గుమన్న ఆస్పత్రి కార్మికులు

- చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ వినతి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వాస్పత్రిలో కార్మికుల వేధింపులు నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించినట్లు తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ తెలిపారు. శనివారం కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల మల మూత్రలు ఎత్తిపోసే అమాయక కార్మికులపై అసత్య ఆరోపణలు నిందలు అబం డాలు మోపితే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శానిటరీ విభాగానికి ఇంచార్జిగా వ్యవహరిస్తున్న సిహెచ్ఓ రాము నాయక్ ఆగడాలపై ఇప్పటికే అనేక పర్యాయాలు కార్మికులు ఫిర్యాదులు అందజేశారని గుర్తు చేశారు.గత నెల కిందట ఆసుపత్రిలో ఓ మృతురాలి చేతిలో బంగారు మాయం సంఘటనలో సూర్య ప్రకాశ్ రెడ్డి అనే వ్యక్తి ఆస్పత్రిలో, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇస్తే దాన్ని ఆసరాగా చేసుకుని ఆసుపత్రిలో కొద్దిమంది వక్రబుద్ధితో 25 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న అమాయక పేద దళిత కుటుంబానికి చెందిన జే. నరసింహ మరో కార్మికుని తప్పుడు పద్ధతులో ఏగదోసి ఇరికించారని తెలిపారు.నెల రోజులకు పైగా వీరిని విచారణ పేరుతో అనేక రోజులు వేధింపులకు చిత్రవదకు గురి చేశారన్నారు. ఈ విచారణలోనే దళితుడైన నరసింహ తీవ్రమైన గాయంతో హైదరాబాద్ నిమ్స్ లో ప్రాణాపాయంతో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో ఏ చిన్న సంఘటన జరిగిన దానికి ఏజెన్సీ కార్మికులనే బాధ్యులుగా చిత్రీకరించడం ఇంతవరకు సమం జసమని నిలదీశారు.ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవలసిన బాధ్యతయుత ఆస్పత్రి సూపరిండెంట్ తమకేమీ సంబంధం లేని విధంగా చోద్యం చూస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు చెన్నయ్య రంగన్న మొగులన్న బాలకోటి యాదయ్య దేవానంద్ మన్యం భీమన్న నైసన్, మున్న,శ్రీను,రాఘవేందర్, నరసింహ, గంగాధర్, ప్రవీణ్, లోకేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకుందాం



మహబూబ్‌నగర్ :విద్యార్థులను ఉత్తమ పౌర లుగా తీర్చే దిద్దుతామని అడ్డాకుల మండలం పొన్నకల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .వెంకటేష్ తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు. శనివారం అడ్డాకుల మండలం పొన్నకల్ పొన్నకల్ పాఠశాలలో విద్యార్థుల తల్లి దండ్రులతో కలిపి సమావేశం నిర్వహించారు. తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలన్నారు. సోమవారం నుంచి జరిగే పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దు కుందామని కోరారు.

ఈ సమావేశంలో బాగా చదివిన విద్యార్థులను అభినందిస్తూ ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 116 రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. పాఠశాల తల్లిదండ్రుల సమావేశానికి క్రమం తప్పకుండా హాజరవుతున్న బెస్ట్ పేరెంట్ చంద్రకళని, పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు జాకీర్ పాష, దొరబాబును సన్మానించారు. సమావేశంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మన్నెం కొండ, పేరెంట్స్ కొండయ్య కృష్ణయ్య చిన్న రాములు, కతాల్, రాములు, చంద్రమ్మ, అమృతమ్మ, వెంకటేశ్వర రెడ్డ, చాంద్‌పాషా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు డి.జనార్ధన్, జాకీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

పీఏం సహాయ నిధి చెక్కుల పంపిణీ



నవాబ్ పేట : మండల పరిధిలోని గుబ్బడిగుచ్చ తండాలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ది దారులు అయిన బి.పన్నికి 12,500 బి.ప్రకాశ్‌కి రూ.37వేలు, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ల ప్రోసీడింగ్ లను లబ్దిదారులకు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల మాజీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు, మాజి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్.ప్రేమ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అందజేశారు కార్యక్ర మంలో తండా మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తండా నాయకులు తదితరులు పాల్గోన్నారు.

పాడి రైతులకు ప్రభుత్వం ప్రాధాన్యత

నవతెలంగాణ -మిడ్జిల్

పాడి రైతుల కోసం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని వెటర్నర్ ఆస్పత్రిలో పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించారు. మండల కేంద్రంలో పాటు బోయిన్పల్లి గ్రామాలలో 332 పశువులకు టీకాలు వేయించినట్లు వెటర్నరీ డాక్టర్ శివరాజ్ తెలిపారు. కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌస్, రైతులు పర్వతాలు, శ్రీనివాస్, పాండు, కోట్ల మల్లయ్య, సత్తయ్య పాడి రైతులు వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల గుండె వైద్య శిబిరం ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరం లో స్టార్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డా.సుమన్ వ్యాస్ చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం లో 78 మంది పిల్లలకు గుండె వ్యాధుల కు సంబంధించి స్క్రీనింగ్ చేసి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి తదుపరి చికిత్స అవసరమని గుర్తించారు. వీరికి హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టార్ ఆస్పత్రి ,హైద్రాబాద్‌లో ఉచితంగా వారికి ఉచితంగా అవసరమైన శాస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు హృదయ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పద్మ,ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ సింగ్,స్టార్ ఆస్పత్రి సీనియర్ మేనేజర్ పద్మాకర్,అసిస్టెంట్ మేనేజర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా



మహబూబ్‌నగర్ : ప్రభుత్వ వివిధ కార్పొరేషన్లలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆ కరెక్ట్ ల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా కోరారు. సొసైటీ తరపున సీఎం కార్యాలయానికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపిం చినట్లు పేర్కొన్నారు. మత్స్యశాఖ, ఆర్టీసీ కార్పొరేషన్, వైద్య ఇతర విభాగాల్లో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యో గులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు 2021 పేస్కేల్, ఇతర బకాయిలు చెల్లిం చాలని కోరారు. మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు.మహబూబ్‌నగర్ పట్టణంలో ముస్లిం స్మశాన వాటికలకు భూమి కేటాయించాలన్నారు.ఉర్దూ మీడియం పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు.ఇంటింటి సమగ్ర సర్వేలో ముస్లిం మైనార్టీల స్థితిగతులను గుర్తించాలని అయన కోరారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి



నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని న్యాయవాది ఎం.ఆంజనేయులు సూచించారు. పాన్‌గల్ మండలం బూసిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డిఫెన్స్ లీగల్ హెడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువులతో పాటు చట్టాలపై న్యాయ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈసందర్భంగా బాల్య వివాహాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే.యాదగిరి, ఎం. రఘు బి.ఆంజనేయులు, ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ విజయమ్మ, పీఎస్ హెచ్ఎం చెనప్ప, ఉపాధ్యా యులు, లోక్ అదాలత్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం మండల మహాసభ

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో ఆదివారం సీపీఎం మండల 7వ మహా సభ నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుంచి పార్టీ చేపట్టిన కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు హాజ రుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు మండలంలోని సీపీఎం పార్టీ నాయకులు, కార్య కర్తలు శాఖ కార్యదర్శిలు, ప్రజా సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

• జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు



విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజు అన్నారు. పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్స్ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. అంతకు ముందు పాఠశాల ప్రాంగణంలో సరస్వతిదేవీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన విద్య అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లి దండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. యాపర్ల హై స్కూల్ ను దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న దాతలు నరేందర్‌రెడ్డి ఆయన కుమారుడు శ్రీహరిరెడ్డిని ఆయన అభినందించారు. గ్రామాల్లోని పాఠశాలలను తీర్చి దిద్దడంలో గ్రామస్తుల సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్‌గౌడ్, కాంప్లెక్ హెచ్ఎం నరసింహా రావు, ఉపాధ్యాయులు వెంకటేశ్, ఈశ్వర్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్ శర్మ, స్వరాజ్యం బాబురెడ్డి, మెయినొద్దీన్, బాలమ్మ, ఇందిర, రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ జయమ్మ , గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

• ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఐద్వా నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిలీల ఏ.లక్ష్మి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో లక్ష్మీ నరసింహ కాలనీలో శనివారం రాష్ట్ర మహాసభల గోడ పత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలందరికీ నెలకు 25 వేలే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందని, అధికారంలోకొచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. సామాజిక పింఛన్లు 2వేల నుండి 4వేలకు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న12 వేలు వెంటనే ఇవ్వా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి మహిళలకు ఉచిత విద్య, వైద్యం, రక్షణ కల్పిం చాలన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన, బహిరంగ నిర్వ హిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి రేణుక, వార్డు కమిటి సభ్యులు రంజన్ని, సుశీల, కమల, శోభ, జ్యోతి, వెంకటమ్మ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సంతస్థలంపై అసత్య ప్రచారం మానుకోండి

• బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ- పెబ్బేరు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సంత స్థలంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని, వేలాదిమంది ప్రజల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్‌గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన 30.19 ఎకరాల స్థలంలో ప్రతి శనివారం జరిగే సంత వేలాది కు టుంబాలు జీవనోపాధికి ఆధారంగా ఉన్నారు. గత పాలకుల సహకారంతో ఆలయ భూమిని పూజారుల పేరుట పట్టా చేయించారని ఆరోపించారు. ఈ స్థలాన్ని కాపాడేందుకు ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు చేస్తున్న ఎమ్మెల్యే మెఘారెడ్డిపై అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. సంత స్థలంపై పార్టీల కతీతంగా పోరాడాల్సింది పోయి, సంత స్థలం పూజారులకే దక్కిందని బీఆర్ఎస్ ప్రచారం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రచారాలు చేసినా, అడ్డంకులు సృష్టించినా సంత స్థలం కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సంత స్థలంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి, సత్యం, షకీల్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపితం చేయడానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల ప్రమాద బీమా కల్పించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహ, టై లర్ తిరుమలేష్, మాలపల్లె తిరుపతయ్య గౌడ్, వాకిటి బాలరాజ్, రంగాపురం పూలెందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ సభ్యుడికి సన్మానం

నవతెలంగాణ -ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడిగా నియమితులైన చారకొండ వెంకటేష్‌ను శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు మక్తల్ నియోజకవర్గ ఏవైసీ సెక్రెటరీ గడ్డం శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం కృషి చాయాలని కోరినట్లు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిన్నంబావి మండల కేంద్రంలో శనివారం కుమార్ అధ్యక్షతన సీపీఎం మండల మూడో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ మండల కార్యదర్శి రాజేందర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవ లంబిస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. రైతులకు సబ్సిడీలు తగ్గిస్తూ కార్పొరేట్ సంస్థలకు రైతులు కల్పిస్తుందన్నారు. నిత్యవసర ధరలను తగ్గించడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. హిందూ, ముస్లింల మధ్య తగాదాల సృష్టిస్తూ మతత్వ విధానాలను అవలంభిస్తున్నారని విమర్శించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, కొంతమంది రైతులకు రుణమాఫీ చేసి, మిగతా రైతులకు చేయకుండా ఆంక్షలు పెడుతూ మాఫీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుం దన్నారు. 98 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.

మండల కన్వీనర్‌గా వెంకటేశ్



అనంతరం సీపీఎం మండల కన్వీనర్‌గా గూడెం గ్రామానికి చెందిన ఎం.వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్యపరిచి పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజేందర్‌గౌడ్ నాయకులు ఎం.వెంకటేష్, దర్గాస్వామి, బాలస్వామి, వెంకటస్వామి, బాబు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

నవ తెలంగాణ- వనపర్తి

జమిలీ ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం, ఒకే ఎన్నిక భావనను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, సమైక్య విధానాలకు విఘాతం కలిగిస్తాయన్నారు. రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుందన్నారు. దేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో జెమిలి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఈ ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. జెమిలీ ఎన్నికలు జరగాలంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్ (ఆర్టికల్స్.83.85.172.174.356.) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఆమోదించడానికి లోక్ సభ, రాజ్యసభలో 67 శాతం మంది సపోర్ట్ చేయాలన్నారు. ఈ బిల్లు 2024 శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. ఇలా చేస్తే రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని ఆయన పిలుపు నిచ్చారు.

బీమా పథకాలపై అవగాహన కల్పించాలి

• బ్యాంకర్లను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలపై అవగాహన కల్పించి ప్రజలు వాటిని సద్వినియోగం చేసు కునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు, ఎస్టీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలకు చేరువ చేయా లన్నారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ అమలయ్యేలా చర్యలు తీసు కోవాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శితో సమన్వయం చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించామని బ్యాంకర్లు కలెక్టర్‌కు వివరించారు.

2018-19లో స్వయం ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 58 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి కారణమేంటని బ్యాంకర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలెక్టర్ ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధిదారుడి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా చర్యలు తీసు టకోవాలన్నారు. గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ (ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందు లోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు.

పీఎంఈజీ పీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ)ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పీఎంఈజీపీ పథకం కింద నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూత న యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే లా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. ఎవరైనా యూ నిట్లు పెట్టడానికి సిద్ధంగా ఉంటే కలెక్టరేట్‌లోని ఇండస్ట్రీస్ శాఖ అధికారి నగేష్ ఫోన్ నెంబర్ 833 2904444ను లేదా లీడ్ బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించాలని సూచిం చారు. ఈ సమావేశంలో డీఆర్డీవో పీడీ ఉమాదేవి, గిరిజన శాఖాధికారి సుశిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ఇండస్ట్రీస్ ఆఫీసర్ నగేష్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా వివిధ పోటీలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ ఆర్.గిరిధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులకు 'విచక్షణతో కూడిన మొబైల్ వాడకం' అనే అంశంపై, డిగ్రీ నుంచిపై స్థాయి వారికి 'తెలంగాణను రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర' అనే అంశాల మీద తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 24 వరకు ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నాలన్నారు. ప్రతిభ కనబర్చిన ముగ్గురికి బహుమతులు అందజేసి, రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. పోలీసు సిబ్బందికి కూడా వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్సై స్థాయి అధికారి వరకు 'సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర' అనే అంశంపై, ఎస్సై స్థాయి నుంచి పై స్థాయి అధికారులకు 'దృఢమైన శరీరంలో దృఢమైన మనస్సు అనే అంశంపై వ్యాసరచన పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలో నిర్వహించనున్నట్లు తెలిపారు. షార్ట్‌ఫిలిం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఔత్సాహిక యువత పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, పోలీసుల కీర్తి ప్రతిష్టను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ వీడియో రూపొందించి పంపించాలన్నారు. మొదటి మూడు ఫోటోలు, వీడియోలకు జిల్లా స్థాయిలో బహుమతి అందజేసి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారన్నారు. ఈ ఫొటో, వీడియోలను ఈనెల 22 లోపు జిల్లా పోలీసు కార్యాలయంలో పీఆర్ఓకు అందజేయాలని పేర్కొన్నారు. పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా ఈనెల 21 నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-వీపనగండ్ల

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధించనున్నట్లు జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబైల్ లేషన్ కోఆర్డినేటర్ యుగేందర్ తెలిపారు. మండల పరిధిలోని కల్వరాల జెడ్పీహెచ్ఎస్, సంగినేనిపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి నిర్వహించే సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను ఏ విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు వివరించారు. పాఠశాలలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, ప్రధానోపాధ్యాయులు రాజవర్ధనచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ గౌరవం పెంచేలా ఉండాలి: ఎస్పీ గిరిధర్



పోలీసు వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పోలీసు వాహనాల నిర్వహణ పోలీస్ శాఖకు గౌరవం పెంచేలా ఉండాలని ఎస్పీ ఆర్.గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు వాహనాల తనిఖీ, పోలీసు వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం, ఎంటీ విభాగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ హాజరై మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని సొంత వాహనం లాగా చూసుకోవాలన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, సంఘటన స్థలాలకు వెళ్లే సమయంలో నిర్దేశించిన వేగం మించకుండా ట్రాఫిక్ నిబం ధనలను పాటించాలన్నారు. ముఖ్యంగా వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో వారీగా వాహనాల నివేదిక సమర్పించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వాహనాల నిర్వహణ సరిగ్గా చూసుకున్న పోలీసు వాహన డ్రైవర్లకు ఎస్పీ ప్రశంసాపత్రాలు, రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి రాందాస్ తేజవత్, ఏఆర్ అదనపు ఎఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ కృష్ణ కిషోర్, వనపర్తి సీఐ నాగభూషణంరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, అప్పలనాయుడు, ఎంటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేర సమీక్ష సమావేశం

ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర విచారణ వేగవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడేటట్లు చేయాలని ఆయన అన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలలో పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో నేరాల తగ్గుముఖం పట్టడానికి సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామ్‌దాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పి కృష్ణ కిషోర్, సైబర్ క్రైమ్ డీఎస్పి రత్నం, వనపర్తి, ఆత్మకూరు సిఐలు నాగభూషణరావు, శివకుమార్, జిల్లాలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలను శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటకు కుళ్ళు తెగులు, ఆకు ముడత పచ్చ, పొగాకు లద్దెపురుగు, ఆశించిందన్నారు. వ్యవసాయ శాఖ అధికా రులు సూచించిన మందులను పిచికారి చేసి, సస్యరక్షణ చర్యలు చేపటాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఈఓ మోహన్ కుమార్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం: సీపీఐ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి కేవిజయ రాములు ఆరోపించారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు గత ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు ఇచ్చిందన్నారు. అధికారం చేపట్టి తొమ్మిది నెలలు దాటిపోయినా ఇచ్చిన హామీలు అమలుకు నోచు కోలేదన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామనిహెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ రైతు భరోసా ఎగ్గొట్టిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ విజ యకుమార్, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, జాత్రు నాయక్, దేవర్ల నరసింహ, జోయబ్ హుస్సేన్, పేట తిరుపతయ్య ,చిలుక సత్యం, మహేశ్వర్ రెడ్డి ,సయ్యద్ జమీల్, శాంతన్న సాగర్, చీర్ల శ్రీనివాసులు ,జానంపేట శ్రీను, సూర్యవంశం గిరి తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్: మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ - మదనాపురం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా పథకాన్ని నిలిపివేయటం దిక్కు మాలిన చర్య అని విమర్శించారు. దగా చేస్తూ పూట గడుపుతున్న కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి, మాసన్న, బోయ వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్య క్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

నాగర్‌కర్నూల్‌లో ఈనెల 27న జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవం టతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అన్నారు. శనివారం కడుకుంట్ల, చిట్యాల గ్రామాల్లో ఆత్మగౌరవ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసి మాలల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిజ్జా సహదేవుడు, మండల అధ్యక్షుడు దాసరి విజయకుమార్, మండల కార్యదర్శి రమేష్, చెన్నకేశవులు, కురుమూర్తి, వెంకటేష్, చిన్నదాసు, వెంకటస్వామి, శాంతన్న, జెట్టి నరసింహ, మన్నెమ్మ భార్గవి, శైలజ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య సభను..

ఈనెల 21న మహబూబ్‌నగర్‌లో జరిగే మాలల చైతన్య సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ భవన్లో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వ ర్యంలో అక్టోబర్ 14 మాలల చైతన్య బస్సు యాత్ర హైదరాబాద్ నుండి ప్రారంభమై నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజా మాబాద్, సంగారెడ్డి మీదుగా మహబూబ్‌నగర్ జిల్లాకు సోమవారం ఉదయం 10 గంటలకు చేరుకుంటుందని ఈ సందర్భంగా నిర్వహించ నున్న సభకు జిల్లాల్లోని మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జ సహదేవ్, బూర్గుల నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కోడేరు

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిత్యావసర ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం మండల పరిధి లోని రాజాపూర్ గ్రామంలో నిర్వహించిన మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన వెంట నే రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తామని చెప్పి కొందరు రైతులకు మాత్ర మే చేసిందన్నారు. ఇంకా మిగిలిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తించలే దని ఇకనైనా తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని అమలు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు నేటికీ కూడా ఖరీఫ్ ముగుస్తున్నప్పటికీ రైతు భరోసా నిధులు జమ కాలేదని అట్టి రైతు భరోసా నిధులను కూడా తక్షణమే విడుదల చేసి రైతులకు పెట్టుబడి భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా నిత్యాసర ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేదప్రజలు విలవిలలాడుతున్నారన్నారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నిత్యవసర సరుకుల ధరలు తగ్గించి ప్రజలకు తోడ్పాటు అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి నెరవేర్చుకుంటూ రావాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) మహాసభల్లో భాగం గా సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పి.నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, శివవర్మ, బిచ్చన్న, ఎండి.మాలిక్, పి.రవి, కాకం లక్ష్మయ్య, వెంకటస్వామి, వి.రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక గురుకుల డిగ్రీ కళాశాలను నాగర్‌కర్నూల్‌కు తరలించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మహిళా డిగ్రీ కళాశాల నాగర్‌కర్నూల్‌కు తరలించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ మన జిల్లాకు చెందిన గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కమ్మదనంలో ప్రైవేటు భవనంలో కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు సరైన వసతులు లేక ప్రైవేటు భవనంలో ఇరుకు గదుల్లో విద్యను అభ్యసిస్తున్నారని, మరుగుదొడ్లకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తికి లాభాలు తేవడానికి ఆ గురుకుల పాఠశాలను కమ్మదనంలో నడిపిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కేంద్రానికి గురుకుల పాఠశాలకు తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, కానీ ఈ కళాశాలను పాలెంలో కొనసాగిస్తున్నారని తక్షణమే ఈ కళాశాలను కొల్లాపూర్‌కు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుధాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శిగా ఎం.దశరథం నాయక్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



పెద్దకొత్తపల్లి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మండల ప్రథమ మహాసభ ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించారు. ఈ మహాసభలో పెద్ద కొత్తపల్లి మండల సీపీఐ(ఎం) నూతన కార్యదర్శిగా దశరథం నాయక్‌ను పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఎం.శీను, నరసింహ, శివ వర్మల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దశరథం మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలపైన నిరంతరం పని చేయడంతో నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు భవిష్యత్తులో ప్రజా సమస్యలపై విద్యార్థి, యువజన, కార్మిక సమస్యలపైన నిరంతరం పనిచేసి, మండలంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మండల కమిటీ సభ్యులు బాలస్వామి, శంకర్, మద్దిలేటి, కాసింలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం), సీఐటీయూ మండల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

• ప్రధానోపాధ్యాయులు ఆనంద్



నవతెలంగాణ-ఊరుకొండ

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని.. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఊరుకొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని.. పౌష్టిక ఆహారం.. విద్యార్థులకు చదువుకోవడానికి అనుకూలంగా ప్రత్యేకమైన వాతావరణం కల్పించాలని.. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే చదువు వస్తుందని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు చదువుకునేందుకు వీలుగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఇళ్లలో విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇష్టమైన సబ్జెక్టుగానీ, కళా నైపుణ్యాలను గాని గుర్తించి వారి భవిష్యత్తుకు సరైన మార్గం కల్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వీరమల్ల రజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఊరుకొండ

మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆలకుంట మల్లేష్ మాతృమూర్తి ఆలకుంట ఎల్లమ్మ(56) శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద రూ.5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార జంగయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దారా బంగారయ్య, నాయకులు దన్నడి వెంకటేష్, వల్లెపు మల్లయ్య, ధార రమేష్, దారా బంగారు, దశరథం తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యాధికారిగా రఘునందన్

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల నూతన విద్యాధికారిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలుగొండ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్లెర్ల రఘునందన్ మండల విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నియమించినందున శుక్రవారం జిల్లా విద్యాధికారి గోవిందరాజుల సమక్షంలో గత మండల విద్యాధికారి కోట్ల భాస్కర్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. శనివారం మండల పరిషత్ అధికారి జి.కథ లప్పను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని ఉమాపూరి గ్రామా నికి చెందిన చెన్న ఎల్లయ్య బాలయ్య అని రెండు కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం చాలా సంతోష కరంగా ఉందని ఆ గ్రామస్తులు సంతో షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరు వురు కుటుంబాలు అనారోగ్యంతో ఎంతో బాధపడుతూ చిన్న ఎల్లయ్య కుటుం బానికి రూ.29వేలు, బాలయ్య కుటుంబానికి రూ.54వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, భగవంతు, మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని, కళాశాల ఆవరణలో ఉన్న వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. విద్యాబోధన విషయంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండి విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు కృషి చేయాలన్నారు. తరగతి గదులలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌తోనే కేసుల పరిష్కారం

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు

నవతెలంగాణ-కందనూలు



జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని డిసెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ కుదిర్చి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి డి.రాజేష్ బాబు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ కోర్టు కాంప్లెక్స్‌లో డిసెంబర్‌లో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై నిర్వహించిన కో-ఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల్లో 13,762 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అందులో భూ తగాదాలకు సంబంధించి 6,236 కేసులు పెండింగ్‌లో ఉండగా, క్రిమినల్ కేసులకు సంబంధించి 7,526 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చుకుని ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని కేసులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసులకు, వివిధ శాఖల అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 29న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 20,071 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా డిసెంబర్‌లో నిర్వహించే లోక్ అదాలత్‌కు అధిక సంఖ్యలో కక్షిదారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టుల నుండి సమన్లు అందుకున్న వ్యక్తులను కోర్టులో హాజరుపరిచే బాధ్యత పోలీసులపైనే ఉంటుందని తెలిపారు. కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ పోలీసులు, న్యాయవాదులు అన్ని శాఖల అధికారులు లోక్ అదాలత్‌కు సహకరించాలన్నారు. ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి న్యాయం అందేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెంట్ గాయత్రి, న్యాయవాదులు, సీఐలు, ఎస్ఐలు, పీపీలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలని మున్సిపల్ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన జీవోల ప్రకారం వేతనాలు చెల్లించాలని, కోటి రూపాయల అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని నిధుల అవకతవకలపై కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అవినీతికి అడ్డాగా మారిందని, కార్మికులకు ఇవ్వాల్సిన ఏరియర్స్, పెంచిన జీతాలు చెల్లించకుండా కార్మికుల శ్రమలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరికి ఇష్టమైన రీతిలో వారు ప్రజల సొమ్మును దోచుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో డీజిల్ కుంభకోణం కావచ్చు, ఈ మధ్యకాలంలో జరిగిన వేతనాల కుంభకోణం కావచ్చు. ఏ కుంభకోణమైన అధికారులు ప్రోత్సలం లేనిది కోటి రూపాయల అవినీతి ఏ విధంగా జరిగిందని ఆయన ప్రశ్నించారు.. మున్సిపాలిటీలో 100 మంది సిబ్బంది పనిచేస్తున్న వారికి వేతనాలు సరైన రీతిలో చెల్లించకుండా బోగస్ పేర్లు రాసి కార్మికులకు చెల్లించకుండా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఏరియర్స్ చెల్లించమంటే బడ్జెట్ లేదని కుంటిసాకులు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు. మున్సిపాలిటీలో పాలకవర్గం అదేవిధంగా కమిషనర్ బాధ్యతలు నిర్వహిస్తున్న మరి కోటి రూపాయల సొమ్మును కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ పెంచిన వితనాలు ఎటువైపు వెళ్ళాయని ప్రశ్నించారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్, పెంచిన వేతనాలు చెల్లించక పోతే సమ్మెను ఉధృతం చేస్తామనిఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్, మున్సిపల్ కార్మికులున్నారు.

మహిళా శక్తి పథకాలను వినియోగించుకోవాలి : ఏపీఓ

నవతెలంగాణ-తెలకపల్లి



మహిళా సంఘాల సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకంలో 14 కాంపోనెంట్లు ఉన్నాయని మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్స్, మిల్క్ అనిమల్ మిల్క్ అనిమల్ డైరీ ఫామ్, కోడి పిల్లల పెంపకం, మదర్ యూనిట్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్, మిల్క్ పార్లర్, మీసేవా, ఈవెంట్ మేనేజర్ మేనేజ్‌మెంట్, మండల సమైక్య క్యాంటీన్, సోలార్ యూనిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కస్టమర్ హైరింగ్ సెంటర్ ట్రాక్టర్ అగ్రికల్చర్ ఇంప్రూవ్‌మెంట్స్ పై పథకాలను అమలు పరచాలని, పూర్తిస్థాయిలో ప్రతి గ్రామ సంఘం నుంచి వచ్చిన అధ్యక్షరాలు సీసీలకు వివరించారు.కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ వెంకటమ్మ, మండల సమైక్య అధ్యక్షురాలు అర్చన, సహాయ కార్యదర్శి గాయత్రి, కోశాధికారి అమృత, ఈసీ మెంబర్స్ రాములమ్మ, బాలమ్మ, షాహిన్, శిరీష, మల్లమ్మ, చంద్రకళ, అంజనమ్మ, సీసీలు నరసింహ, సుగుణయ్య, సుజాత, అకౌంటెంట్ శ్వేత, ఆపరేటర్ శైలజ, అటెండర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

నష్టపోయిన వరి రైతులకు ఆర్థిక సాయం అందించాలి

• తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్

నవతెలంగాణ-కొల్లాపూర్



భారీ వర్షాలకు నష్టపోయిన వరి రైతులకు ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం, నార్లాపూర్, మొలచింతపల్లి గ్రామాల్లో శనివారం ఆయన రైతులతో కలిసి మాట్లాడుతూ బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చేతికొచ్చిన వరి పంట నేలమట్టం పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతులు ఎకరానికి రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చు అవుతుందని, ఇంకొక నెల వస్తే కోతకొచ్చే వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయ అధికారులు ఈ గ్రామాల వ్యవసాయ పొలాలలో పర్యవేక్షణ చేసి నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకట్‌స్వామి, రాముడు, శంకరయ్య, తదితరులున్నారు.

గ్రామాల్లో సమస్యలు లేకుండా చేయాలి

• డీఆర్డీఏ ఏపీడీ చంద్రశేఖర్

నవతెలంగాణ - ఊరుకొండ



మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులపైన ఉందని ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ తమ విధులు నిర్వర్తించాలని డీఆర్డీఏ ఏపీడీఓ చంద్రశేఖర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని మాధారం గ్రామాన్ని ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్యాన్ని, తాగునీరు సరఫరా తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో నాటిన మొక్కలు పాడైపోయిన వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటించామన్నారు. అనంతరం మండల కేంద్రంలో వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీవో నర్సిములు, పి.కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

గ్రూప్-1 అధికారికి ఐఏఎస్ పదోన్నతి

నవతెలంగాణ-అచ్చంపేట

ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన కట్ట చంద్రశేఖర్ రెడ్డి గ్రూప్-1 అధికారి. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నతస్థాయి విధులు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రశేఖర్ రెడ్డికి ఐఏఎస్‌గా పదోన్నతి కల్పించింది. దీంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి చెందిన వ్యక్తి కలెక్టర్ కావడంతో గ్రామస్తులు కట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ శ్రీను, తాలూకా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి శేఖర్ గౌడ్, పలువురు ప్రజా పతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-బిజినపల్లి


మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శంకర నేత్రాలయ కుటి వైద్యశాల, చెన్నై వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డి రాంచంద్రారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరం పర్యవేక్షకులు శెట్టి జగత్ చంద్రయ్య, అడ్వకేట్ వీరశేఖర్ కోరారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రాంచంద్రారెడ్డి సహకారంతో శనివారం చెన్నైలోని శంకర నేత్రాలయ కంటి వైద్యశాల డాక్టర్లు, 20మంది సిబ్బంది, రెండు ఆపరేషన్ థియేటర్లు కలిగిన బస్సులు, ఆధునిక పరికరాలతో వైద్య, పరీక్షలు చేసి అవసరమైన వారికి అక్కడిక్కడే శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి, వైద్య శిబిరం కో-ఆర్డినేటర్ రాజు, డాక్టర్ శంకర్, డాక్టర్ స్వర్ణిమ సిబ్బంది సత్యరాజు, వెంకటేష్ కృష్ణమూర్తి, బాను, ప్రశాంత్, మహేష్, 20 మంది సిబ్బంది ఉన్నారు.

వాగు దాటుతుండగా పాడి గేదె మృతి

తెలకపల్లి : మండల కేంద్రంలోని పేద రైతు అప్పల తిరుపతయ్యకు చెందిన పాడి గేదే శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని వాగు దాటుకుంటుండగా ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృతి చెందినట్లు బాధిత రైతు అప్పల తిరుపతయ్య తెలిపారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రస్థాయికి శాంతినికేతన్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ- తెలకపల్లి



మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్లో ఈనెల16,17, తేదీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర శిక్షక్, కళా ఉత్సవ్ - 2024 పోటీలలో శాంతినికేతన్ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు వినోద్ కుమార్, భరత్, అజయ్ గౌడ్, తొమ్మిదో తరగతి చరణ్ తేజ్, జస్వంత్ రెడ్డి పాల్గొని మైమ్(ముకాభినయం) విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి దక్కించుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ సురేందర్ రావు శనివారం తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్ ఇంద్ర కుమార్, దీపా సెబస్టియన్ ఉపాధ్యాయులు అభినందించారు.

శుద్ధమైన తాగునీటితో ప్రజా ఆరోగ్యం : ఎంపీడీఓ

నవతెలంగాణ-బిజినేపల్లి



సరైన మోతాదులో ఖనిజ లవణాలు కలిగి ఉన్న శుద్ధమైన తాగునీటితోనే ప్రజా ఆరోగ్యానికి భద్రత అని ఎంపీడీఓ కతలప్ప అన్నారు. మండల కేంద్రంలో ని రైతు వేదిక భవనంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం శనివారం ముగించారు. కార్యక్రమంలో ఎంపీవో నరసింహులు, మిషన్ భగీరథ ఏఈ మేకల మద్దిలేటి, మంచినీటి సహాయకులు నరిగె రాములు, కృష్ణయ్య, భీమని రాము, తదితరులున్నారు.

మండల విద్యాధికారిగా భాస్కర్ శర్మ

కోడేరు : మండల కేంద్రంలో గత కొన్నాళ్లుగా భాస్కర్ రెడ్డి మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. దీంతో శనివారం నూతన విద్యాధికారిగా భాస్కర్ శర్మ బాధ్యతలు స్వీకరించారు

ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండాలి : ఎస్సై

పెంట్లవెల్లి : మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ మోసాలపై ఎస్సై రామన్ గౌడ్ అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'వెంకటేశ్వర శెట్టిని విధుల నుంచి తప్పించాలి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించేటువంటి వెంకటేశ్వర శెట్టి విధులకు రాకుండా ఆన్ డ్యూటీ పేరుతో విద్యార్థులకు విద్యను బోధించకుండా గత రెండు నెలలుగా ఓడీ(ఆన్ డ్యూటీ) పేరుతో విధులకు నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.తరుణ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.హనుమంతు మండల విద్యాధికారి ఇమ్మానియేల్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తక్షణమే వెంకటేశ్వర శెట్టిని విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

ఐద్వా రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఈనెల 21 నుంచి 23 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించి గోడపత్రికను కల్వకుర్తి పట్టణంలో ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు పద్మ మాట్లాడుతూ ఐద్వా ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు నిర్మల, కృష్ణవేణి, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీను ప్రతిభ

నవతెలంగాణ-కందనూలు



గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న 35వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలలో భాగంగా మొదటి రోజు కందనూలు జిల్లా చెందిన క్రీడాకారుడు కాత్రావత్ శ్రీను 1500 మీటర్ల పరుగు పందెంలో 3:55.7 సెకన్లతో అత్యుత్తమ ప్రదర్శనతో సౌత్ జోన్ అథ్లెటిక్స్ మీట్‌లో సరికొత్త రికార్డు సాధించాడని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాత్రావత్ శ్రీనుకు శిక్షణ ఇచ్చి జాతీయస్థాయిలో మెడల్ సాధించడానికి తోడ్పడిన జీవీ.సుబ్బారావును, శ్రీనును జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యా యులు అభినందించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-కొల్లాపూర్



కుడికిళ్ల గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్ శనివారం బస్టాండులో బస్సు డిపో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడికిళ్ల గ్రామానికి చెందిన విద్యార్థులు 40 మందికి పైగా కొల్లాపూర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి చదువుకుంటున్నారని, విద్యార్థులకు దాదాపుగా వారం రోజుల నుంచి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాకు ఉదయం 9గంటలకు, సాయంత్రం 5గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రవి, అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌గా నర్సిరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన విద్యుత్ ఉద్యోగుల బదిలీలలో భాగంగా కల్వకుర్తి పట్టణానికి లైన్మెన్‌గా బదిలీపై వచ్చిన నర్సిరెడ్డి శనివారం స్థానిక యూనియన్ నాయకులతో కలిసి బాధ్యతలను స్వీకరించారు. మొన్నటి వరకు మండలంలోని గుండూరు గ్రామంలో లైన్మెన్‌గా ఆయన విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయినింగ్ రిపోర్ట్‌ను స్థానిక ఏఈ శ్రీనివాస్ నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య, యూనియన్ నాయకులు లక్ష్మణ్, రాజశేఖర్, బాల్ రామ్ నాయక్, పాండు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-ఊట్కూర్

పిల్లల చదువులపై తల్లిదండ్రులు ఇంటిదగ్గర శ్రద్ధ వహించాలని విద్యాశాఖ డీఈవో అబ్దుల్ గని అన్నారు శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ సమావేశానికి డీఈఓ అబ్దుల్ గని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు చూడాలని పిల్లల కుటుంబ సభ్యులకు సూచించారు. అప్పర్ ఐడి పై డీఈఓ ఆదేశాలు విద్యార్థుల తల్లిదండ్రులకు వాడిపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత గల మధ్యాహ్నం భోజనాన్ని వండించాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విలీన సభను జయప్రదం చేయండి



మక్తల్ :పట్టణంలో హైద్రాబాద్‌లో జరిగే విలీన సభ జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యస్ కిరణ్ అన్నారు . మక్తల్ పట్టణంలో ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది.. ఉమ్మడి ప్రణా ళికను ఆమోదించింది. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐ ఎఫ్ టి యును, టీయుసీఐ లో విలీనం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. అక్టోబర్ 20, 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించాము. ఈ బహిరంగ ప్రకటన తర్వాత టీయుసీఐగా తెలంగాణలో కొనసాగుతుంది. దీనిని కార్మికులు, మిత్రు లు అర్థం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఈసరి రమేష్ , గోవిందు , రాఘు , అనిల్ , రవి , భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడికి సన్మానం...

క్రిష్ణా :ఆపద ఉందని తెలిసిన వెంటనే నేనున్నానంటూ బసవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెయ్యి మందికి పైగా రక్తదానం చేయించి,రోగులకు ప్రాణదాత అయిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు వాకిటి బస్వరాజ్ కు మాగనూర్ ఉమ్మడి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బ్లడ్ అవసరం ఉందని చెబితే చాలు తన సొంత ఖర్చులతో సంబంధిత బ్లడ్ గ్రూప్ వారిని తీసుకువెళ్లి నేరుగా బాధితునికి రక్తం అందిస్తారు.అంతటి సేవాగుణం బస్వరాజ్ కే సొంతమన్నారు.ఫ్రీ బ్లడ్ డొనేషన్,పేదలకు ఆర్థిక సహాయం,పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం బాధ్యత తీసుకొని సహాయం చేయించడం చాలా సంతోషకరమన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్‌దాస్‌వేణుగోపాల్,వాకిటి వాబయ్య,బ్యాగరి మహేష్,టప్ప రమేష్,కొర్వేని కృష్ణయ్యపుర రవిలు ఉన్నారు.

రక్తదానం మహాదానం

నవతెలంగాణ - నారాయణపేట

మానవసేవే మాధవసేవ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అంజమ్మ అనే మహిళ ప్రసవానికి వచ్చిన సమయంలో బ్లడ్ కావాలని వైద్యులు నిర్ధారించగ కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ను సంప్రదించారు.వెంటనే స్పందించిన నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ మెంబర్ సాయికుమార్ రక్తదానం చేపించారు. రక్తదానం మహాదానం అంటూ మానవత్వంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన సాయికుమార్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్, రాకేష్ పాల్గొన్నారు

జూరాలలో20 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- జూరాలకు భారీగా వరద నీరు

నవ తెలంగాణ- ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర శనివారం నాడు అధికారుల సమాచారం వరకు కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుండి భారీగా వరదనీరు పెరగడంతో జూరాలలో కూడా భారీగా పెరిగిందని పీజేపీ అధికారులు తెలిపారు.అదే తరుణంలో ఎగువ ప్రాంతం నుండి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుండి 1, లక్ష 14వేల క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 20 ట్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 82వేల 336 నీరు గేట్ల ద్వారా వదులుతున్నట్లు తెలిపారు. 5 టీఎంసీల 631 నీటిమట్టం ఉన్నట్లు జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 35 వేల 882 క్యూసెక్కుల నీటిని కరెంటు ఉత్పత్తికి వాడుతున్నట్లు అధికారులు పెర్కోన్నారు. ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు లెఫ్ట్ కెనాల్ కాల్వకు 20 రైటు కెనాల్ కాల్వకు 720 క్యూసెక్కుల ను వదులుతున్నాట్లు తెలిపారు. ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు 1 లక్షల 20 వేల 465 క్యూసెక్కుల నీరును దిగువకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు

రైతు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు రాథయ్య అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబ సభ్యులైన భార్య అరుణమ్మ కు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయ చెక్కును అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, కౌన్సిలర్ మురళి,మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు గోపి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడంలో గ్రామ మండల కమిటీలు బాధ్యత వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సంక్షిత్ గంగ్వార్

నవ తెలంగాణ వనపర్తి

బాల్యవివాహాలను అరికట్టడంలో గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీల (వీసీపీసీ), మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీల (ఎంసీపీసీ) పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బాల్యవివాహాలను అరికట్టే అంశంపై జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడం ఎంతో ముఖ్యమని చెప్పారు. అ ప్రతి గ్రామంలో గ్రామస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను, మండల స్థాయిలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను యాక్టివేట్ చేయాలని సూచించారువీరికి బాల్య వివాహాలను కట్టడి చేయడంలో కేసులు నమోదు చేయడానికి అధికారం ఉంటుం దని తెలిపారు. అక్టోబర్ చివరి వారంను "చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్" గా గుర్తించి కమిటీల ఆధ్వర్యంలో బాలల సంరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాలల సంరక్షణకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 పైన అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, డివైస్ఓ సుధీర్ రెడ్డి, బీసీ శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, డిపిఓ సురేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున, డిసిపిఓ రాంబాబు, ఫిషరీస్ అధికారి లక్ష్మప్ప, తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి అరుదైన పురస్కారం



మక్తల్ :గత 30 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూనే అనేక సామాజిక, సహాయక కార్యక్రమాలు చేపడుతూ ప్రమాదాలలో గాయపడిన వారిని తన చేతులతో తన వాహనంలో ఎక్కించుకొని మరి ఆసుపత్రులకు తీసుకువెళ్లి సొంత ఖర్చులతో వైద్యం చేయించడం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కీ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది.గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చ్యువల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని శనివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలోనీ కంబన్ కళారై ఆరాగం వేదికగా జరిగిన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సేవా రంగానికి సంబంధించిన గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవిత కాలంలో చివరి అంకం వరకు ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని ప్రకటించారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తహసీల్దార్ కు ఆదేశం
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ప్లాట్ రెగ్యులరైజేషన్ మ్యాప్ ద్వారా ఏలా పరిష్కరిస్తారు ?
- రైతు వేదిక సంబంధించిన 30 ఫీట్ల రోడ్డు మార్గము పెడుతున్నారా ?



నవతెలంగాణ - మరికల్

ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ రెగులరైజేషన్ స్కీం) పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోనీ ఆత్మకూరు రోడ్డుకు వెళ్ళే రహదారి పక్కన ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ ఆర్ ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్ కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని పంచాయతీ కార్యదర్శి ని అడిగి తెలుసుకున్నారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరి స్తారని విషయాన్ని కలెక్టర్ ఫోన్ ద్వారా పరిశీలించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను క్షుణ్ణంగా పరిశీలించి క్లియర్ చేయాలని సూచించారు. ఇరిగేషన్, రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ మూడు శాఖల అధికారులు సంయుక్తంగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు క్షేత్రస్థాయి కి వెళ్లాలన్నారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తుకు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని తెలిపారు. అలాగే మహబూబ్ నగర్ రోడ్డు మార్గంలోని రైతు బజార్ సమీపంలో 4.20 ఎకరాలలోని పలు ప్లాట్ల కు సంబంధించి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ఎలా జరుగుతుందన్నారు. 30 ఫీట్ల రోడ్డు మార్గం వదిలి పెడుతున్నారా లేదా అని, యాప్ లో సూచించిన ఎంపికలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని ఆమె ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో సిబ్బందికి ఉత్పన్నమయ్యే. కామన్ సమస్యలకు జూమ్ ద్వారా అవగాహన కల్పించాలని టీపిఓ కిరణ్ కు కలెక్టర్ సూచించారు. మరికల్ మండలంలో ఇంకా పెండింగ్ లో ఉన్న 1800 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి శాఖ పరమైన అంశాలపై తహసీల్దార్ జమీల్ తో చర్చించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. చివరగా ఆత్మకూరు రోడ్ లో నూతనంగా నిర్మాణం అవుతున్న మండల కాంప్లెక్స్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆ కాంప్లెక్స్ భవనంలో ఏ ఏ కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. కాంప్లెక్స్ నిర్మాణ వ్యయం ఎంత అని తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. మిగతా నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి కాంప్లెక్స్ ను ప్రారంభానికి అంతా సిద్ధం చేయాలని తహసీల్దారు జమీల్ ను ఆదేశించారు. జిల్లాలోనే మరికల్ మండల కాంప్లెక్స్ ఒక మాడల్ గ మారుతుందని, భవన సముదాయం చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ జమీల్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, ఎంపీడీవో కొండన్న, ఎంపీడీవో పావని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నారాయణపేట : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ విసి హాలులో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పెండింగ్ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత అధికారులను వివరణ కోరారు. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మద్దూర్, కోస్గి మండలాలలోనే అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండడంపై ఆ మండలాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను సున్నితంగా హెచ్చరిస్తూ త్వరితగతిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ కు యాప్ లో ఉత్పన్నమవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ దశలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఓ . కృష్ణ, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మరికల్ ఎంపీడీవో పావని, మద్దూర్, కోస్గి, నారాయణపేట, ధన్వాడ,మరికల్, నర్వ, ఊట్కూరు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల ఆర్‌ఐలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



పేటలో సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీనీ ప్రారంభం



నవతెలంగాణ : నారాయణపేట

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా న్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.ఎం. కప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం. కప్ క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నవంబర్ మొదటి వారంలో సి.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21 న హైదారాబాద్ లో సెర్ మనీ ఉంటుందని అన్నారు. పేట జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెల్జింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగా పరిష్కరించు కుంటారన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకు రావాలని సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు. తన చిన్న వయసులో అందరూ చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని అనేవారని, ఆటలాడితే రావనే అపోహ ఉండేదని, కానీ ఇప్పుడు చదువుకుంటేనే కాదు.. ఆటలాడితే కూడా (క్రీడా కోటలో) ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడి ని ఈ సందర్భంగా ఎస్పీ ఉదాహరించారు. సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవా లని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి డాక్టరేట్

మక్తల్ :మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రఖ్యాత అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడంపై మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మక్తల్ పట్టణ ంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా మందంజలో నిలిచే వాకిటి శ్రీహరి ఇప్పటికే ఎన్నోసార్లు తన సేవా తత్పరతతో ముందంజలో నిలిచారని అన్నారు. నియోజకవర్గ ప్రజలే కాకుండా.. రహదారులపై ఎవరికి ఎలాంటి చిన్న ఆపద కలిగినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించి వారికి చేయూత కల్పించే దిశగా చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతం అని కొనియాడారు. కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, గొల్లపల్లి నారాయణ , చెన్నయ్య సాగర్ ,ఏ. రవికుమార్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కున్సీ నాగేందర్ ,కావలి తాయప్ప ,వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, కావలి ఆంజ నేయులు, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్, ఉస్మానుద్దీన్, పెద్దింటి మల్లేష్ ,బహదూర్, మెకానిక్ రాము ,దండు వెంకట్ రెడ్డి , బోయ నరసింహ ,మంజూరు ఇలాహి,అఫ్రోజ్, పీర్ పాషా, రత్న కుమార్ ,బండారి శేఖర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ భవన్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నారాయణపేట ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు రెడ్డప్ప, సూర్యచంద్ర, హైమావతి, నారాయణమ్మ, రాఘవాచారి, వెంకట్రాములు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పుకున్నప్పటికీ మౌలికంగా రాష్ట్రంలో 30 వేల పాఠశాలలు, యూనివర్సిటీలు, డైట్ కాలేజీలు ఎలాంటి శ్రద్ధ పెట్టకుండా తూతూ మంత్రంగా మెరుగులు సరిచేస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు అంటూ నేల విడిచి సాము చేస్తున్నారు. ఉదాహరణ మన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడమే అని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో 12 శాతం నిధులు కేటాయించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. యూనివర్సిటీలలో 2 వేల ప్రొఫెసర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,30 లక్షల మంది నిరుద్యోగులు పోగుపడి ఉండటం సమాజంలో విద్యా సంక్షోభానికి ఓ ఉదాహరణ అని తెలిపారు.వృత్తి విద్యను 8వ తరగతి నుండి ప్రవేశపెట్టడం వంటి కుట్రలు ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు.స్కిల్ యూనివ ర్సిటీని ప్రభుత్వమే కాకుండా ప్రైవేట్ వ్యక్తులు భాగస్వామ్యాన్ని కోరడం రిజర్వేషన్లకు విఘాతం కలిగించడమే, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగులకు గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండన్న, సిఎల్‌సి నాయకులు కాళేశ్వర్,టీపీటీఎఫ్ నాయకులు రామకృష్ణ, నారాయణ, ప్రభుత్వా లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల రిలీవ్ పట్ల తపస్ హర్షం

- తపస్ జిల్లా సమన్వయకర్త సురేష్

నవ తెలంగాణ - ఊట్కూర్



గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం బదిలీలు చేపట్ట లేకపోవడంతో నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉపాధ్యాయుల యొక్క పదోన్నతులు, బదిలీలు చేపట్టడం పట్ల తపస్ జిల్లా సమన్వయకర్త సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఉట్కూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జూన్ నెలలో బదిలీ అయినప్పటికీ చాలా మంది ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేదు. జీవో నెంబర్ 25 పేరుతో ఉపాధ్యాయులను బదిలీ అయినప్పటికీ కూడా అదే స్థానంలో కొనసాగించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు నిన్న బదిలీ అయినటువంటి ప్రతి ఉపాధ్యాయుని రిలీవ్ చేయడం జరిగిందన్నారు.అనంతరం. తపస్ మండల అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ బదిలీ అయినటువంటి ప్రతి ఎస్జీటీ టీచర్ను కూడా రిలీవ్ చేయాలని తపస్ సంఘ పక్షాన అనేక పోరాటాలు కూడా చేయడం జరిగిందన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి బస్నెష్, కిరణ్, పృథ్వీరాజ్, నరసింహ, శ్రీధర్, మంజుల తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి
- ఎస్సై కుర్మయ్య



నవతెలంగాణ - నర్వ

సైబర్ నేరాలు,నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కురుమయ్య సూచించారు. శనివారం నర్వ మండల పరిధిలోని పాతేర్చెడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,బాల్య వివాహాల పైన అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఎదురైన తక్షణమే 100 కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.అలాగే సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి వినియోగించుకోవాలన్నారు.బాల్య వివాహాలు చేసినా,ప్రోత్సహించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరు కూడా ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని,తమ వ్యక్తిగత విషయాలను,వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో గాని,ఇతరులకు గాని పంపకూడదన్నారు.అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవ కాశం ఉంటుంది.కాబట్టి ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ధైర్యంగా భయపడకుండా షీ టీమ్ ని గానీ, లేదా డయల్ 100 ని సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై,బెల్ట్‌ల పంపిణి



నర్వ : మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల లో శనివారం పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యా ర్థులకు టై బెల్టులను పంపిణీ చేశారు. అంతకంటే ముందు జరిగిన తల్లిదండ్రుల సమా వేశంలో హెచ్ఎం ఉస్మాన్ మాట్లాడు తూ పిల్లలతో తల్లిదండ్రులు ఎలా ఉండాలి అనే అంశంపై అవగాహన కల్పించా డు.పరీక్షల సమయాలలో విద్యార్థులకు అండగా ఉంటూ వారికి సహాయకారులుగా ఉండడంపై వివరించారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రాములు,కృష్ణయ్య,బాలస్వామి చారి,శీను,బాబు,సహిదా పాల్గొన్నారు.

Sow cause notice
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT ; NARAYANPET
I.A.No : 142 of 2024
in
A.S.No. of 2024

Between:
Smt.Puspanjalidevi and another
...Petitioner/Appellants.
AND
Ragavareddy and others.
...Respondent/Respondent.

To
Rakesh Reddy S/o Kista Reddy age 32 years occup;Agri all R/o Kistapoor village shivara of Dhanwada Mandal dist.Narayanpet.

Whereas petitioner/appellants have filed the appeal in which the Petitioner/appellants filed the delay condonation petition

Hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material question realting to the suit or who shall accompanied by same person able to answer all such question on 22.11.2024 at 10.30 clock in the noon to answer the claim and further you are hereby directed to file on that day a counter on the said day mentioned.

TAKEN Notice that in default of you appearance on day before mentioned the petition will be heard and determined in you absence.

Given under my hand the seal of the Court this day 2024

Sd/-
PRINCIPAL DIST JUDGE AT : NARAYANPET.

Through
Sri.Mallikarjun & Surendrachary.v.
Advocatse Narayanpet.
Dist Narayanpet.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
ఆదివారం | అక్టోబర్ 20, 2024 | www.navatelangana.com

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వెంకటస్వామి కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ధరూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) 3వ మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 25 26 తేదీలలో గంజికి వెళ్లే మార్గంలో ఉన్న అనంత కన్వెన్షన్ హాల్లో ఉంటాయన్నారు. ఈ మహాసభలకు ధరూర్ మండలం నుండి కూడా కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పేరు నరసింహ మండల కార్యదర్శి దేవదాసు, నాయకులు మేకల నరసింహులు, మోష, ప్రవీణ్, తిమ్మప్ప ఆంజనేయులు, నరసింహులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న పిలుపునిచ్చారు. అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ముందుగల అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం పార్టీ జిల్లా మహాసభల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్లో జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఉన్న పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ హాజరవుతున్నట్లు తెలిపారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఎం అలంపూర్ మండల కార్యదర్శి జికె ఈదన్న, టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, పార్టీ సభ్యులు నరసింహ, నాగరాజు, అయ్యప్ప, భూపాల్, చెంచన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్‌ను అందజేత

నవతెలంగాణ -మల్దకల్



మండలం బిజ్జారం గ్రామానికి చెందిన బొజ్జన్న తండ్రి లింగన్నకు .జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లెటర్‌ను అందజేశారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరై అయిన 1లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

భారత్ కుమార్‌కు అభినంధనలు

నవతెలంగాణ- ధరూర్



ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి డ్యాం కు చెందిన మహేశ్వరమ్మ అంజనేయులు కుమారుడు భారత్ కుమార్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు. సందర్భంగా కాంగ్రెస్ సరితమ్మ క్యాంప్ కార్యాల యంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజక వర్గ ఇంచార్జీ సరితమ్మ..మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్. విద్యార్థినీ సన్మానించి, అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డీపీఆర్ఓ సారథ్యంలో
జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు

నవతెలంగాణ- ఇటిక్యాల



ఇటిక్యాల మండలం లోని పుటాన్ దొడ్డి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం డీపీఆర్ఓ సారథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు అక్షరాస్యత పై జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల కార్మిక నిర్మూలన చట్టం గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సారథి కళాకారులు కేశవులు ,కృష్ణ ,కవిత, భూపతి నాయుడు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగదీష్‌కి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ సరితమ్మ క్యాంప్ కార్యా లయంలో దౌదర్ పల్లి 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎస్ఆర్ జగదీష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహిం చారు. ఆయా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,కృష్ణయ్య గౌడ్,గుంతబావి శ్రీను,రామకృష్ణ, దడవాయి నర్సింహులు,లక్ష్మినారాయణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలి



నవతెలంగాణ గట్టు

భవిష్య భారత్ స్వచ్ఛంధ సేవా సంస్థ, ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో మండలంలోని, తప్పెట్లమోర్సు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో శనివారం నాడు సేంద్రియ పద్ధతిలో మిరప, వరి వేరుశనగ పంటలను ఎలా పండించాలి అనే దానిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి చేశారు. ఈ కార్యక్రమములో జీవనోపాధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయం చేయటం వలన పంటకు అయ్యేటు వంటి కార్చును తగ్గించుకొని మన వుండే నాటు ఆవు పంచికం, పేడ, ప్రకృతిలో దొరికే వాటితో చెట్ల ఆకులతో మనం మందులను తాయారు చేసుకోవచ్చని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం పూర్తి ఐనా తరువాత రైతులకు వేపనూనెను 75 శాతం సబ్సిడీతో 35 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ కె పరమేష్ ఆచారి , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రతిరోజగా పాఠశాలకు పంపించాలి: ఎంఈఓ



గట్టు : మండల పరిధిలోని మాచర్ల ప్రాథమిక పాఠశాల లో శనివారం పిటిఎం సమావేశం నిర్వహించారు. ఈ పిటిఎం సమా వేశా నికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వీ నల్లా రెడ్డి హాజరయ్యారు అనం తరం ఆయన మాట్లాడుతూతమ పిల్లలను రెగ్యులర్గా పాఠశాలకు పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేయడమైనది కార్యక్రమంలోని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

ధరణి పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ తహసీల్దార్లకు ఆదేశించారు. శనివారం అదనపు ఛాంబర్ ఛాంబర్ నందు అన్ని మండలాల తహసీల్దార్లతో పెండింగ్ ధరణి దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. మాడ్యూల్ 33 కు సంబంధించి పూర్తి చేయడం, ప్రొహిబిటెడ్ ల్యాండ్ దరఖాస్తులను, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యాచరణను అన్ని మండలాల తహసీల్దార్లు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎ.ఓ వీరభద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.శనివారం సి.యం. కప్ -2024 టార్చ్ ని సంగాల పార్క్ వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాస రావు, గద్వాల్ శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీ పెద్ద సంఖ్యలో హాజరైన యువత సంగల పార్క్ నుండి గద్వాల్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024 పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామ స్థాయిలోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎం కప్ కార్యక్రమం ద్వారా గ్రామ, మండల,జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంత రాష్ట్ర స్థాయిలో ఒలింపిక్స్ లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖిత జరీన్, టి20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీ స్థాయిలో నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతా యన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందన్నారు.క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి పోలీస్ శాఖలో ప్రవేశం చడం సులభం, ఎందుకంటే శారీరక ఆరోగ్యం,మానసిక బలాన్ని కలగలిపితేనే ఈ రంగంలో సవాళ్లను అధిగమించగలమని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి ఎంపిక వుతున్న యువ క్రీడాకారులు, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొందే అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్-2024 ప్రధానంగా గ్రామాల్లో, మండలాల్లో ,జిల్లాలో క్రీడలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించ బడుతున్నాయని అన్నారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో గద్వాల చెందిన క్రీడలు క్రీడాకారులు సెలెక్ట్, అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్ లో జరగబోయే క్రీడల్లో కూడా గద్వాల ప్రాం తానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, బెటాలియన్ డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్, జిల్లా క్రీడా అధికారి బి.యస్ ఆనంద్,అధికారులు క్రీడా కారులు, పాల్గొన్నారు.

సీఎం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు : అదనపు కలెక్టర్

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల



తెలంగాణ ముఖ్యమంత్రి కప్ - 2024 క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు సీఎం కప్-2024 పోటీలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లా స్థాయిలో క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంఈఓ, పీఈటీలు క్రీడలను నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి, ఒక కమిటీని ఏర్పాటు చేయాలనీ సూచించారు.సీఎం కప్-2024 షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు అక్టోబర్ 21 నుండి 24 వరకు, మండల స్థాయి పోటీలు అక్టోబర్ 26 నుండి 30 వరకు, జిల్లా స్థాయి పోటీలు నవంబర్ 8 నుండి 13 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 16 నుండి 26 వరకు శిక్షణా శిబిరం, నవంబర్ 28 నుండి డిసెంబర్ 5 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులను ఎంపిక చేయడంలో శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను గుర్తించడం ముఖ్యమని, వారి ప్రతిభను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణలో స్థానిక వనరులను వినుయోగించుకోవాలని సూచించారు.ఈ క్రీడల్లో ప్రధానంగా ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలనీ అధికారులకు ఆదేశించారు. విద్యా అభ్యాసంలో అంతరాయం లేకుండా క్రీడల్లో కూడా పాల్గొనే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో క్రీడలు ఘనంగా జరగాలని, విద్యార్థుల్లో క్రీడా ఆసక్తి పెంచడానికి పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్.డి.ఓ రామ్ చందర్,ఎ.ఓ వీర భద్రప్ప, జిల్లా క్రీడా అధికారి బి.యస్.ఆనంద్, తహసీల్దార్లు,ఎం.పి.డి.ఓ లు,ప్రధానోపాధ్యాయులు,పి.ఈ.టి లు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

మల్దకల్: మండలం పాల్వాయి గ్రామానికి చెందిన తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం సలహాదారుడు ఎస్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ నేతృత్వంలో జర్నలిస్టు సుదర్శన్ కుటుంబాన్ని పరామర్శించినునట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్టు సుదర్శన్ పై కొంతమంది మారణాయుధాలతో దాడి జరిగిన సంఘటనపై తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం సలహా దారుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ తీవ్రంగా ఖండించారు.త్వరలోనే దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ నేతృత్వంలో భద్రాది కొత్తగూడెం జిల్లా ఇల్లందు గ్రామానికి చేరుకొని సుదర్శన్ కుటుంబాన్ని పరామర్శించనునట్లు తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం సలహాదారుడు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

కోనో కార్పస్ చెట్లు తొలగింపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యం 18 వ వార్డు టీం సభ్యులు, శృతి వనం వాకర్స్ సభ్యుల వినతుల వల్ల పట్టణంలో కోన కార్పస్ చెట్లను తొలగిస్తున్నారు. కోనో కా ర్పస్ చెట్టు పై పక్షులు వాలవు . పశువులు కూడా తినవు . చెట్టు నుండి వీచే గాలి వల్ల శ్వా స కోసం వ్యాధులు రకరకాల వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని తెలియజేస్తూ మానవాళికి ప్రాణాంతకమైన ఈ చెట్టు తొలగించాలని జిల్లా అధికారులు, మునిసిపాలిటీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. కోనో కార్పస్ తొలగించాలంటూ 18వ వార్డ్ మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యం టీం సభ్యులు కృషి చేయడం జరిగింది పార్కుల్లో తొలగింపు పూర్తి చేసి, కలెక్టరేట్ డివైడర్ వీరాపురం వరకు తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టినందుకు గద్వాల పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కి, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు 18వ వార్డు మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యం టీం సభ్యులు తెలియజేశారు. మరియు జిల్లా కలెక్టర్ కి మున్సిపల్ సిబ్బందికి వినతి కొనో కార్పస్ చెట్లు తీసిన పార్కుల్లో ఇప్పుడు తీయబోతున్న డివైడర్లు వేర్లతో సహా తీస్తే ఈ చెట్టు మళ్లీ రాదు లేకపోతే ఈ చెట్టు కుదురు వేర్ల నుంచి మళ్లీ ఒకటి రెండు నెలల లో మళ్లీ పెద్ద చెట్టు అయిపోతుంది దయచేసి వేర్ల తో సహా ఈ చెట్టును తీయాలని మరియు వీటి స్థానంలో మంచి ఆరోగ్యాన్ని ఆహ్లాదకరంచే చెట్లు పెట్టాలని గద్వాల పట్టణ ప్రజలు మరియు మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యం 18 వ వార్డు టీం సభ్యులు జిల్లా కలెక్టర్ ని కోరారు.

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్వీ విభాగం తరపున దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రాక్షసకంగా వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు.గ్రూప్ -1పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలన్నారు. మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పైన రాక్షసికంగా వ్యవహరించి గ్రూప్ -1అభ్యర్థుల పైన లాఠీ ఛార్జి చేయడం దుర్మార్గమన్నారు.కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 29న తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు మాధవ్, మాజ్,భువన్, బషీర్, తాంజిల్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

మల్దకల్: మండల కేంద్రము లో బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజ్ మాట్లాడుతూ... గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షను రీ షెడ్యూలు చేయాలని అభ్యర్థుల డిమాండ్ చేశారు. ఈనెల 21 కు ప్రభుత్వం ఎగ్జామ్ నిర్వహిస్తామనడం మూర్ఖత్వమన్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 31, వేలమంది వరకు క్వాలిఫై అయితే 34 వేల మందిని మెయిన్ పరీక్షకు ఎలా అనుమతిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షుడు ఉల్లిగడ్డల గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికలో కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని బాసు శ్యామల, హనుమంతు నాయుడు అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ప్రకటన కు నిరసనంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మోనేష్,శ్రీ రాములు,మాజు,మాజీ సర్పంచ్ పరుష రాముడు,రాము నాయుడు,తిమ్మప్ప గౌడ్ ,రాజు నాయుడు, చింతరేవుల ముని మౌర్య,కొళాయి భాస్కర్,రోల్లి కృష్ణ ,నరసిం హులు, జస్వంత్,సోను,ఫరాజ్,రాజు,గంగాధర్,కామేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ మండలం లింగనవాయి గ్రామంలో న్యూ ప్లాట్స్ లోని చివరి వీధిలో సీసీ రోడ్డు వేయాలని శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి వర్షపు నీటిలో నాట్లు వేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీకే ఈదన్న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు సిసి రోడ్లు లేక పడుతున్నారని, ఆ దారి గుండా రోజు పంట పొలాలకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు తిరుగుతూ నిత్యం రద్దీగా ఉంటుందని, మోకాళ్ళ లోతు గుంతలు పడడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు అనేకమార్లుగా కింద పడిన సందర్భాలు ఉన్నాయని ఆరోపించారు. గతంలో పలుమార్లు సిసి రోడ్లు వేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.నిరసన తెలిపిన వారిలో కాలనీవాసులు లోకేష్, స్వాములు, రజియాబి, నజీర్ అహ్మద్, రహీం, రామాంజనేయులు తదితరులు ఉన్నారు

మృతుని కుటుంబానికి చెక్కు అందజేత



మల్దకల్: మండల పరిధిలోని మల్లెందొడ్డి గ్రామంలో ఇటీవల గుండెపోటు వలన మరణించిన గొంగళ్ల గోపాల్ కుటుంబానికి రూ.2లక్షల చెక్ ను ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ జి రాఘవేంద్ర అంద చేశారు. ఎల్కూరు ఏపీజీవీబీ బ్యాంక్ లో రూ.436 తో పిఎం జెజెబివై క్రింద నమోదు చేసుకోవడం వలన వారి కుటుంబానికి రూ.2లక్షల బీమా వచ్చిందనీ మేనేజర్ తెలిపారు. మల్లెందొడ్డి గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో నామినీ అయినటువంటి మహేశ్వరి కి బ్రాంచ్ మేనేజర్ అందచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరు పిఎంజె జెబివై,పిఎంఎస్‌బివై,ఏపీవై క్రింద నమోదు చేసుకోవాలని వారికి తెలిపారు.

విజయ భాస్కర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా దళిత జర్నలిస్టు రాష్ట్ర నాయకులు కె. విజయ భాస్కర్ ను దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జాన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు పలు సేవలు అందించారని తెలిపారు. దళిత జర్నలి స్టులను ఒక తాటి పైకి తీసుకొచ్చి సమస్యలపై కృషి చేయాలని కొరారు. ప్రభుత్వం కల్పించే అన్ని పథకాలు దళిత జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తించజేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. ప్రతి జర్నలిస్టుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్య బీమా, తదితర వాటిని కల్పించే వరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటన్న, సలహా దారులు రంజిత్, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యులు తిరుమలేష్, రజనీ కాంత్, గోపాల్, నడిగడ్డ బహుజన సేన జిల్లా అధ్యక్షులు దానయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులకు చేస్తామన్న రూ.2లక్షల రుణమాఫీని పూర్తిగా చేయకుండా సాంకేతిక పరమైన కారణాలను సాకుగా చూపుతూ అమలు పరచడం లేదని,ఇట్టి విషయమై నిన్న జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చినటువంటి బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారని మరోవైపు మంత్రివెూ నిన్న జరిగిన బహిరంగ సభలో రూ.2లక్షల వరకు పూర్తిగా రుణమాఫీ చేయడం జరిగిందని రైతులని మభ్య పెట్టారని,ఇప్పటిదాకా రూ.2లక్షల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కానీ వారి వివరాలు సేకరించి త్వరలో కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శనివారం జిల్లా కార్యాలయంలో రంజిత్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సాకుగా చూపుతున్న సమస్యలను పరిష్కారం చేసి,రైతులకు వెంటనే రెండు లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అలాగే దసరా లోపు ఇస్తామన్న రైతు భరోసాను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటన్నిటిని తుంగలోకి తొక్కుతుందని వాపోయారు. త్వరలో జిల్లావ్యాప్తంగా రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అధికారిక పార్టీ నాయకులు కూడా ఇట్టి విషయమై దృష్టి సారించి వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి, ప్రేమ్ రాజ్ సర్వేశ్,కార్తీక్ పాల్గొన్నారు.